క్లుప్తంగా

ఉగ్రదాడి హేయం

–ఖండించిన మాజీ ఎమ్మెల్యే

శ్రీకాళహస్తి: జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాం వద్ద పర్యాటకులపై ఉగ్రవాద దాడిని శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. దేశ సమైక్యతను దెబ్బతీసే ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించరాదని అన్నారు. పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు చేసిన దారుణకాండ హేయమని, ఇది తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. ముష్కరులు, వారికి అండదండలు అందిస్తున్న పొరుగు దేశంపై కేంద్రం మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. బాధితులకు కేంద్ర ప్రభుత్వం న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

'సిపాయి భరోసా' పంపిణీ



ఏర్పేడు(రేణిగుంట): ఏర్పేడు మండలం చెన్నంపల్లెలో బుధవారం ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం 'సిపాయి భరోసా' పంపిణీ చేశారు. గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఏ.మునిలక్ష్మి ఇంటికి వెళ్లి ఆయన పరామర్శించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు నిత్యావసర సరుకులతో కూడిన సిపాయి భరోసా కిట్‌ను అందజేశారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతంగాల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌ల రద్దుకు పోరాడుదాం

శ్రీకాళహస్తి: లేబర్ కోడ్‌ల రద్దుకు పోరాడాలని శ్రీకాళహస్తి ఐఎఫ్‌టీయూ అనుబంధ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ కార్యదర్శి రామినేని హరి కృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, మేడేను ఘనంగా నిర్వహించాలని, కార్యకర్తలు, వివిధ సంఘాలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించాలని కోరారు. సీనియర్ నాయకులు వెంకటరత్నం, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు శోభ, ప్రాజెక్ట్ ప్రధాన కార్యదర్శి స్వరాజ్య లక్ష్మి, కోశాధికారి కల్పన, పలువురు నాయకురాళ్లు పాల్గొన్నారు.

బంగారు గొలుసు చోరీ

బుచ్చినాయుడుకండ్రిగ: నిద్రిస్తున్న మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ చేసిన సంఘటన మండలంలోని పల్లమాలలో వెలుగు చూసింది. కుటుంబ సభ్యుల కథనం మేరకు.. బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని పల్లమాల గ్రామానికి చెందిన విజయమ్మ మంగళవారం రాత్రి కుటుంబ సభ్యులతో కలసి ఇంటి ముందు ఆరుబయట నిద్రిస్తుండగా దొంగలు ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కొని పారిపోయారు. బాధితు రాలు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్ఐ విశ్వనాథనాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

శ్రీకాళహస్తి: రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాలు..నాయుడుపేటకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ ముత్యాలయ్య వరిపొట్టు లోడుతో నాయుడుపేటకు వెళుతూ తొట్టంబేడు సమీపంలో టిఫిన్ చేసేందుకు దిగి వెళ్తుండగా అదే సమయంలో ఓ ట్రాక్టర్ ముత్యాలయ్యను ఢీకొంది. ఈ ఘటనలో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. రెండవ పట్టణ సీఐ వెంకటేశ్వర్లు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్‌ను అరెస్ట్ చేశారు. పోస్టుమార్టం అనంతరం ముత్యాలయ్య మృతదేహాన్ని మృతుడి బంధువులకు అప్పగించారు. అలాగే శ్రీకాళహస్తి మండలం అరవకొత్తూరుకు చెందిన రామిరెడ్డి బుధవారం ద్విచక్ర వాహనంపై తొట్టంబేడు మండలం జ్ఞానాంబ కండ్రిగకు వెళుతుండగా బెంగళూరు నుంచి నెల్లూరు వైపు వెళుతున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో రామిరెడ్డి అక్కకిక్కడే మృతి చెందాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నివాళి



బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కాటూరుకు చెందిన వైఎస్సార్‌సీపీ యూత్ నాయకుడు సుబ్రమణ్యం (35) చిత్రపటానికి నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ నెల 12న సుబ్రమణ్యం గుండెపోటుకు గురై మరణించారు. బుధవారం నిర్వహించిన కర్మక్రియలకు రాజేష్ హాజరయ్యారు. మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కె.మణి నాయుడు, స్టేట్ ఎస్సీ సెల్ కార్యదర్శి గురునాథం, వైస్ ఎంపీపీ బాబురెడ్డి, నాయకులు అజయ్‌కుమార్‌రెడ్డి, గురవయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ చర్యలేవీ?

వరదయ్యపాళెం: రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో ఓ దళిత యువకుడి కుటుంబాన్ని ఊరంతా బహిష్కరిస్తే ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి చిన్నా ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన వరదయ్యపాళెంలో పాత్రికేయులతో మాట్లాడారు. పిఠాపురం నియోజకవర్గంలోని మల్లం గ్రామంలో ఓ చిన్న కారణానికి దళితుడు పల్లపు సురేష్ కుటుంబాన్ని సాంఘిక బహిష్కరణకు గురి చేయడం కూటమి ప్రభుత్వం అండదండలతోనే జరిగిందని, దీనిని ఖండిస్తున్నట్లు ఆయన చెప్పారు. కనీసం నిత్యావసరాలు కూడా ఆ కుటుంబానికి అందనివ్వకుండా అడ్డుపడడం సిగ్గుచేటన్నారు.

ఉగ్రదాడిని నిరసిస్తూ కొవ్వొత్తులతో ర్యాలీ

నారాయణవనం: కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్ర దాడి దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని, ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించేందుకు కేంద్రం పటిష్ట చర్యలు తీసుకోవాలని సత్యవేడు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి నూకతోటి రాజేష్ అన్నారు. ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండిస్తూ బుధవారం సాయంత్రం నల్లబ్యాడ్జీలను ధరించి నారాయణవనంలో పార్టీ శ్రేణులతో ఆయన కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాజేష్ మీడియాతో మాట్లాడారు. అభం శుభం ఎరుగని పర్యాటకులను ఏ మతస్తులో అడిగి మరీ కాల్చిచంపడం ఉగ్రవాదుల మతమౌఢ్యానికి నిదర్శనమన్నారు. ఉగ్రవాదుల్ని, వారికి అండదండలు ఇస్తున్న పొరుగు దేశానికి తగిన బుద్ధి చెప్పాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో మండల కన్వీనర్ సారకాయలు, ఎంపీపీ దివాకర్‌రెడ్డి, పార్టీ జిల్లా క్రియాశీల కార్యదర్శి రాకేష్ కిరణ్, రాష్ట్ర వాణిజ్య విభాగ సంయుక్త కార్యదర్శి అన్నాదొరై, వైస్ ఎంపీపీ శివశంకర్, ఎంపీటీసీ శంకరయ్య, సర్పంచులు సుబ్రమణ్యం, ఏలుమలై, ముఖ్య నాయకులు గురుస్వామి, దొరైరాజ్, అశోక్, పీజీ బాబు, గోవింద స్వామి, మంజునాథ్, సారకాయలు, యువరాజ్, ప్రేమ్‌కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.



బుచ్చినాయుడుకండ్రిగ: కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

బుచ్చినాయుడుకండ్రిగలో..

బుచ్చినాయుడుకండ్రిగ: కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండిస్తూ బుధవారం బుచ్చినాయుడుకండ్రిగలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనరు కొనతనేనిమణినాయుడు ఆధ్వర్యంలో నాయకులు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. టూరిస్టులపై దాడి చేసి హతమార్చడం అత్యంత హేయమని, ఉగ్రవాద మూకల్ని కేంద్రం ఏరివేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు సాయినాయుడు, గురునాథం, బాబు రెడ్డి, అజయ్‌కుమార్‌రెడ్డి, కోటేశ్వరరావు, జయచంద్రనాయుడు, సముద్రాలఅశోక్, నాగూర్, వెంకటేశ్వర్లు, రాజశేఖర్, అఖిల్, పాల్గొన్నారు.

సత్యవేడులో..

సత్యవేడు: ఉగ్రవాదుల హత్యాకాండను నిరసిస్తూ సింగిల్‌విండో మాజీ చైర్మన్ కేవీ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి వైఎస్సార్‌సీపీ శ్రేణులు, గాంధీ విగ్రహం, వైఎస్సార్ విగ్రహాల వద్ద కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించాయి. కార్యక్రమంలో సర్పంచ్ రమేష్, జిల్లా మాజీ కార్యదర్శి కే.చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీ రవి, శ్రీనివాసులు రెడ్డి. పళణి, శ్రీరాములు రెడ్డి, కే. శ్యాంప్రసాద్‌రెడ్డి, రాబిన్ తదితరులు పాల్గొన్నారు.

నాగలాపురంలో..

నాగలాపురం: కశ్మీర్‌లో ఉగ్రవాదుల దారుణ కాండను నిరసిస్తూ నాగలాపురం మేజర్ పంచాయతి సర్పంచ్ చిన్నదొరై సుధా ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు టవర్ క్లాక్ కూడలి వద్ద విద్యుత్ దీపాలు ఆర్పివేసి కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీ నిర్వహించారు. ఉగ్రదాడిలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న పర్యాటకులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు ఉదయ్ కుమార్ రెడ్డి, హరిబాబు, ఉదయ్, ధనరాజ్, దేశన్, చిరంజీవి, రాజ, ఏలుమలై, ముత్తు తదితరులు పాల్గొన్నారు.

రేణిగుంటలో జర్నలిస్టుల శాంతి ర్యాలీ

రేణిగుంట (శ్రీకాళహస్తి రూరల్): ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ రేణిగుంట జర్నలిస్టులు బుధవారం రాత్రి కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. రైల్వే స్టేషన్ ఆవరణలోని గాంధీ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేసి మాట్లాడా రు. సీనియర్ జర్నలిస్టులు శివమూర్తి ఉమేష్, జర్నలిస్టులు చిన్నారావు, మణి, భాగ్యరాజ్, మధు, కృష్ణమూర్తి, సత్యరాజ్, మురళి యాదవ్, రాజశేఖర్, జలీల్, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ర్యాలీ..

అలాగే, రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ జీపాలెం తేజోవతి ఆధ్వర్యంలో రేణిగుంటలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, ఇందుకుమార్ రెడ్డి పార్తిపన్, శివారెడ్డి, జాన్ మధుకర్, అపర్ణ, రాజశేఖర్, శ్యామ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్ నివాళి

శ్రీకాళహస్తి: కాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ శ్రీకాళహస్తిలోని గాంధీ మహాత్ముని విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నివాళులు అర్పించింది. కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కమిషనర్ టి.రమేష్ బాబు, జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి జి. విజయకుమార్, యూత్ చైర్మన్ ఎస్‌కె. అజారుద్దీన్, స్కౌట్ మాస్టర్ విద్యాసాగర్, నిఖిల్, తనూజ్ కుమార్, స్కౌట్స్ విద్యార్థులు పాల్గొన్నారు.



నారాయణవనంలో కొవ్వొత్తుల ర్యాలీలో రాజేష్ తదితరులు



సత్యవేడులో..



నాగలాపురంలో..





రేణిగుంటలో : కొవ్వొత్తులతో ర్యాలీ చేస్తున్న జర్నలిస్టులు, బీజేపీ నాయకులు



నివాళులు అర్పిస్తున్న స్కౌట్స్ అండ్ గైడ్స్

ప్రభుత్వ స్కూళ్లలో ఉత్తమ ఫలితాలు

శ్రీకాళహస్తి: పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా ఉన్న 22 ఉన్నత పాఠశాలల్లో పానగల్ ఉన్నత పాఠశాల, రాచగున్నేరి స్కూల్ వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. 90శాతం ఉత్తీర్ణత బీవీపురం ఉన్నత పాఠశాల, ఏపీ ఎస్‌డబ్ల్యూఎస్, కాసాగార్డెన్, వాంపల్లె జెడ్పీ హైస్కూల్ సాధించాయి. కిరణ్ (బాబు అగ్రహారం పురపాలక సంఘ ఉన్నత పాఠశాల)589 మార్కులు, తనీష్‌రాజ్ మోషెస్(జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల)584మార్కులు, కీర్తనా బాయి(స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ, రాజీవ్‌నగర్) 583 మార్కులు సాధించారు. కిరణ్‌ను డీఈవో కేవీఎన్ కుమార్, ఎంఈవోలు భువనేశ్వరి, బాలయ్య ఘనంగా సన్మానించారు.



తనీష్‌రాజ్ మోషెస్ , కీర్తనాబాయి

రేణిగుంట మండల టాపర్ మాధవి

రేణిగుంట (శ్రీకాళహస్తి రూరల్): పదో తరగతి పరీక్షల ఫలితాల్లో ప్రభుత్వ స్కూళ్ల పరంగా జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని మాధవి 573 మార్కులతో రేణిగుంట మండల టాపర్‌గా నిలిచింది. గురవరాజుపల్లె దళితవాడకు చెందిన శివ హేమలత దంపతుల కుమార్తె మాధవి మండల టాపర్‌గా నిలవడంతో పలువురు అభినందించారు. ఇక, ప్రభుత్వ పాఠశాలల్లో పరీక్షలు రాసిన 562 విద్యార్థుల్లో 335 మంది ఉత్తీర్ణులయ్యారు. 227 మంది ఫెయిల్ అయ్యారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలలు 59.61 శాతం ఉత్తీర్ణత సాధించాయి. ట్రిపుల్ ఐటీలో చేరటమే తన ధ్యేయమని మాధవి తెలిపింది.



బండి మాధవి

తొట్టంబేడు మండల టాపర్ జ్యోతీశ్వర్

శ్రీకాళహస్తి: టెన్త్ ఫలితాల్లో తొట్టంబేడు మండలంలోని పెద్ద కన్నలి జెడ్పీ హైస్కూల్‌కు చెందిన జ్యోతీశ్వర్ 582, పి.పూజిత 559 మార్కులు సాధించి మండలంలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. వారిని హెచ్ఎం మాధవయ్య, టీచర్లు అభినందించారు.



జ్యోతీశ్వర్, పూజిత

టెన్త్ ఫలితాల్లో ప్రతిభ చాటారు

ఏర్పేడు(రేణిగుంట): టెన్త్ ఫలితాల్లో ఏర్పేడు మండలంలోని కందాడ జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని కె.రేష్మ 569, వ్యాసాశ్రమ విద్యార్థిని యమున, మునగలపాళెం విద్యార్థిని సుహాసిని 566 చొప్పున, పల్లం హైస్కూల్ విద్యార్థిని 559మార్కులు సాధించింది. అలాగే మండలంలో బండారుపల్లి హైస్కూల్లో 21మందికి 18 మంది, కందాడ హైస్కూల్‌లో 46మందికి గాను 37మంది, మునగలపాళెంలో 61మందికి 41మంది, పల్లంలో 106మందికి 88మంది, పాపానాయుడుపేటలో 96మందికి 77మంది, పంగూరులో 42మందికి 35మంది, ఏర్పేడు జెడ్పీ హైస్కూల్లో 96మందికి 77మంది ఉత్తీర్ణులైనట్లు ఎంఈవో ప్రేమలత తెలిపారు.



రేష్మ , సుహాసిని

నాగలాపురం టాపర్ లీలప్రసాద్

నాగలాపురం: టెన్త్ ఫలితాల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్లస్ విద్యార్థులు ప్రతిభ కనబరచారని ఎంఈఓ బాబయ్య తెలిపారు. పరీక్షలు రాసిన మొత్తం 108 మందిలో 108 మందీ ఉత్తీర్ణులయ్యారని, ఇద్దరు పరీక్షలకు గైర్హాజరవడంతో 80 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు చెప్పారు. ప్రథమ స్థానంలో ఎస్.లీలప్రసాద్ 575/600, ద్వితీయ స్థానంలో ఎమ్.శ్రీనిధి 570/600, తృతీయ స్థానంలో ఆర్.గాయత్రి 546/600 నిలిచినట్లు చెప్పారు.



కిరణ్‌ను సన్మానిస్తున్న విద్యాశాఖ అధికారులు



ఎస్.లీల ప్రసాద్, ఎం.శ్రీదేవి

సత్యవేడు మండల టాపర్ లోహిత్

సత్యవేడు: పదవ తరగతి ఫలితాల్లో మండల టాపర్‌గా మాస్టర్ స్కూల్ విద్యార్థి జి.లోహిత్ 587/600 నిలిచాడు. అలాగే, బాలుర గురుకుల విద్యార్థి జె.ఉదయ్ కుమార్ 580, మాస్టర్ స్కూల్ విద్యార్థి ఎస్.తేజ సాయి వికాస్ 580 ద్వితీయ స్థానంలో, ఆర్.మిత్రవింద 578 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచాడు. 11 ప్రభుత్వ పాఠశాలల నుంచి 506 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 323 మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ పాఠశాలలు 64 శాతం ఉత్తీర్ణత సాధించాయి.



జి.లోహిత్

అమ్మాయిలే టాపర్లు

–డీవైఈఓ ప్రభాకర్‌రాజు



మహాలక్ష్మి హేమావతి హరిత

నారాయణవనం: పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో బాలికలే టాపర్లుగా నిలిచారని, మండలంలో మొదటి 10 స్థానాల్లో 9 స్థానాల్లో అమ్మాయిలే నిలిచారని ఇన్‌చార్జి డీవైఈఓ ప్రభాకర్‌రాజు తెలిపారు. మండలంలోని నాలుగు జెడ్పీ హైస్కూళ్ల నుంచి పరీక్షలు రాసిన 372 మందిలో 236 మంది ఉత్తీర్ణులయ్యారని, వీరిలో 20 మంది 550 మార్కుల పైచిలుకు సాధించారని చెప్పారు. పాలమంగళం విద్యార్థిని చరిష్మా 588 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. నారాయణవనం బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థినులు మహాలక్ష్మి (585), హేమావతి (582), పాలమంగళం విద్యార్థినులు హరిత (582), ఆసీస్ (518), బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని మోనిశ్రీ (580), యామిని (579), యశస్వి (577) సాధించినట్లు వివరించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను డీవైఈఓతోపాటు ఎంఈఓ–2 జనార్ధన్‌రాజు అభినందించారు. ఫెయిలైన విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వారి ఉత్తీర్ణతకు కృషి చేస్తామన్నారు.

బీఎన్ కండ్రిగ టాపర్ రూపశ్రీ

బుచ్చినాయుడుకండ్రిగ: టెన్త్ ఫలితాల్లో మండలంలోని కల్లివెట్టు జెడ్పీ ఉన్నత పాఠశాల 76 శాతం, నెలవాయి 45 శాతం, బుచ్చినాయుడుకండ్రిగ 48 శాతం, పల్లమాల 52 శాతం, చల్లమాంబపురం 88 శాతం ఉత్తీర్ణత సాధించాయి. పల్లమాల జెడ్పీ హైస్కూల్ విద్యార్థి రూపశ్రీ 559/600 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. మనోజ్–553, బీఎన్ కండ్రిగ హైస్కూల్ విద్యార్థిని సుప్రియ 553 మార్కులతో ద్వితీయ స్థానం, మోనిష 540తో తృతీయ స్థానంలో నిలిచారు.



రూపశ్రీ

వరదయ్యపాళెం టాపర్ లాస్యశ్రీ

వరదయ్యపాళెం: పదో తరగతి ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు 48.46 శాతానికే పరిమితమయ్యాయి. పరీక్షలు రాసిన 293 మందిలో 142 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ సరస్వతి తెలిపారు. కారిపాకం, సంతవేలూరు హైస్కూళ్లు 60శాతంవరదయ్యపాళెం, పాండూరు హైస్కూళ్లు 50 శాతం, బత్తలవల్లం 35 శాతం, గోవర్ధనపురం 34 శాతం ఉత్తీర్ణత సాధించాయి. వరదయ్యపాళెం హైస్కూల్‌కు చెందిన ఎం. లాస్యశ్రీ (561), ఎస్. దీప్తిసాయి (560), ఏ. హారిక (548), గోవర్ధనపురం హైస్కూల్‌కు చెందిన యు. నందిని (548), అదే పాఠశాలకు చెందిన ఎస్‌కే మసూద్ (546), కారిపాకం హైస్కూల్‌కు చెందిన హేమసాయి (546) మార్కులతో సత్తా చాటారు.



లాస్యశ్రీ

కష్టాలను అధిగమించి..

వరదయ్యపాళెంలోని బీసీకాలనీకి చెందిన శివ, మునికుమారి దంపతులకు చెందిన కుమారుడు చాణిక్య యాదవ్ పది పరీక్షల సమయంలో చివరి పరీక్ష నాటికి అనారోగ్యం పాలయ్యాడు. 24గంటల కడుపు నొప్పి రావడంతో చికిత్స చేయించుకుని చివరి పరీక్షకు అనారోగ్యాన్ని సైతం దిగమింగి హాజరయ్యాడు. విడుదలైన ఫలితాల్లో 525 మార్కులు సాధించి మండల టాప్ టెన్ టాపర్లలో ఒకరిగా నిలిచాడు.



చాణిక్య యాదవ్

'నాగార్జున' వంద శాతం ఉత్తీర్ణత

రేణిగుంట (శ్రీకాళహస్తి రూరల్): పదో తరగతి పరీక్షల్లో రేణిగుంటలోని నాగార్జున పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పరీక్షలు రాసిన 56 మందీ ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 27 మంది 500 కు పైగా మార్కులు సాధించారు. జ్యోత్స్న 594 మార్కులతో మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. విద్యార్థులను కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, హెడ్మాస్టర్ జనార్ధన్, టీచర్లు అభినందించారు.

'బషీర్స్ తపస్య' వర్షిణికి సన్మానం

మండలంలో 595 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిన డాక్టర్ బషీర్స్ తపస్య స్కూల్ విద్యార్థిని వర్షిణిని స్కూల్ యాజమాన్యంతోపాటు పాఠశాల అధినేత విక్రమ్ శాలీ, డైరెక్టర్ అనూష, ఆషా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు, సన్మానించారు.



విద్యార్థులతో నాగార్జున పబ్లిక్ స్కూల్ యాజమాన్యం

సత్తా చాటిన వ్యాసాశ్రమ విద్యార్థినులు

ఏర్పేడు(రేణిగుంట): ఏర్పేడు వ్యాసాశ్రమంలోని ఎస్వీ కన్యా గురుకుల పాఠశాల విద్యార్థినులు టెన్త్ ఫలితాల్లో సత్తా చాటారు. పరీక్షలు రాసిన 42మందిలో 41మంది విద్యార్థినులు ఉత్తీర్ణులయ్యారు. ఎం.యమున 566, ఎం.పూజశ్రీ 559, ఎస్.జ్యోత్స్న 545, ఎస్.గ్రీష్మ 534, బి.రమాదేవి 531, కె.నందిని 529, ఎన్.యశ్విత 520, ఎన్.శ్రీలత 504 మార్కులు సాధించారు. వారిని వ్యాసాశ్రమ పీఠాధిపతి సద్గురు పరిపూర్ణానంద గిరి స్వామి ఆశీర్వదించారు. ఆశ్రమ మేనేజర్ మన్నెం అమరనాధరెడ్డి, హెచ్ఎం సుమలత అభినందించారు.



ఎం.యమున ఎం.పూజశ్రీ

వారపు సంత వేలం

నాగలాపురం: మండలంలోని సురుటుపల్లి పంచాయతీ కార్యాలయంలో వారపు సంత బహిరంగ వేలం నిర్వహించారు. గ్రామానికి చెందిన కె.దిలీప్ రూ.2,68,500 లకు వేలంలో కైవసం చేసుకున్నట్టు పంచాయతీ కార్యదర్శి యూసఫ్ ఖాన్ తెలిపారు. సర్పంచ్ కాంతమ్మ, ఎంపీడీఓ బాలాజి నాయక్, ఈఓపీఆర్డీ నాగరత్నమ్మ, వేలం పాటదారులు పాల్గొన్నారు.

పెద్దకనపర్తిలో శీతలాంబ విగ్రహ ప్రతిష్ఠ

శ్రీకాళహస్తి: తొట్టంబేడు మండలం పెద్దకనపర్తి గ్రామ దేవత శీతాలాంబ విగ్రహ ప్రతిష్ఠాపన భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డికి ఆలయ కమిటీ ఘనస్వాగతం పలికింది. ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు.. ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని మొక్కారు. కార్యక్రమంలో అంజూరు తారక శ్రీనివాసులు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు రఘురామయ్య, వసంతయ్య, అంజూరు కృష్ణ, మణినాయుడు, కనపర్తి పాపయ్య, సుధాకర్, గోపి, సుబ్రహ్మణ్యం, సాధన మున్నా, రాయల్, కంతా ఉదయ్, సురేష్, దయాకర్, ప్రసాద్, అంకయ్య, గంగయ్యయాదవ్, పసుపులేటి చిన్న, అంజూరు మణి, వెంకటేష్ పాల్గొన్నారు.

ఆర్టీసీ గ్యారేజీలో..

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఆర్టీసీ గ్యారేజీలో డిపో ఆలయ కమిటీ సహకారంతో నూతనంగా నిర్మించిన శివాలయంలో బుధవారం మృత్యుంజయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన, మహా కుంభాభిషేకం, యాగ పూజలు ఘనంగా నిర్వహించారు. గ్యారేజీలో ప్రత్యేక యాగశాల ఏర్పాటు చేసి కలశ స్థాపన పూజలు, హోమాలను శాస్త్రోక్తంగా చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులను వేదపండితుల ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ టీ.మునిచంద్ర, డిపో ఆలయ కమిటీ సభ్యులు పసుపులేటి శ్రీనివాసకుమార్, శ్రీధర్, రోశయ్య, మురళి, భాగ్యరాజ్, గుణశేఖర్, శివకుమార్, ఎంఎఫ్ కల్యాణ్, సీఐ చిట్టెమ్మ, సిఐపి.నిర్మల, వీజే కుమార్, బీఎస్ఆర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



శీతాలాంబను దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

ఇళ్ల స్థలాల పంపిణీలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం

- ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

వరదయ్యపాళెం: సత్యవేడు నియోజకవర్గంలో సంబంధం లేని వ్యక్తులు పెత్తనం చెలాయించేందుకు అధికారులపై ఒత్తిళ్లు తెస్తున్నారని, వాటికి ఏ అధికారీ తలొగ్గరాదని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం దిశానిర్దేశం చేశారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాట్లాడారు. మండలంలోని వరదయ్యపాళెం, ఇందిరానగర్ పంచాయతీలకు సంబంధించి ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ కోసం గత ప్రభుత్వం హయాంలో 13 ఎకరాలు కొనుగోలు చేసినప్పటికీ ఇప్పటివరకూ పట్టాలు ఇవ్వకపోవడం, తాను హెచ్చరిస్తూ పట్టించుకోవడం లేదని రెవెన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం కార్యాలయంలో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐ కూడా అందుబాటులో లేకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని, సర్వ సభ్య సమావేశానికి కూడా గైర్హాజరు కావడం క్షమార్హం కాదని మండిపడ్డారు. అనధికారిక వ్యక్తుల పెత్తనంపై ఇకపై ఉపేక్షించబోమని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ప్రసాద్, ఏఓ గౌరి, ఎంఈఓ గున్నయ్య, వైద్యాధికారిణి ద్వైత, సీడీపీఓ దేవకుమారి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిమూలం

మా బడి మాకే కావాలి

–పిల్లలతో కలిసి తల్లిదండ్రుల ధర్నా

రేణిగుంట (శ్రీకాళహస్తి రూరల్): పాఠశాల విలీనాన్ని నిరసిస్తూ తమ పిల్లలతో కలిసి తల్లిదండ్రులు ధర్నా చేసిన సంఘటన బుధవారం రేణిగుంట మండలం ఆర్.మల్లవరం పంచాయతీ కుమ్మరపల్లెలోని బేసిక్ ప్రైమరీ స్కూల్ వద్ద చోటుచేసుకుంది. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడారు. తమ పిల్లలు బాలబడి నుంచి ఐదవ తరగతి వరకు ఇక్కడ 40మంది చదువుతున్నారని, వీరిలో ఎక్కువమంది తుమ్మలగుంట గిరిజన పిల్లలు ఉన్నారన్నారు. ఇప్పుడు విలీనం చేయడంతో మూడు కిలోమీటర్ల దూరంలోని ఎల్ఎల్‌కండ్రిగ స్కూల్‌కు 3,4,5వ తరగతి పిల్లలు వెళ్లాల్సి ఉంటుందని, రెక్కాడితే డొక్కాడని తాము పిల్లల్ని అంతదూరం పంపలేమని, అధికారులు స్పందించి విలీనం ప్రక్రియను నిలుపుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో చదువులకు స్వస్తి పలకడం తప్పితే మరో మార్గం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి విలీన ప్రక్రియను నిలుపుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్‌పర్సన్, తుమ్మలగుంట ఎస్టీ కాలనీకి చెందిన ప్రశాంతి, కుమ్మరపల్లె దళితవాడకు చెందిన విద్యార్థి తల్లి విష్ణుప్రియ, ఆర్.మల్లవరం సర్పంచ్ బాబ్జిరెడ్డి తదితరులు మాట్లాడారు.



వివాదాస్పద కల్కి భూముల్లో సర్వే



సర్వే చేస్తున్న అధికారులు

వరదయ్యపాళెం: ఉబ్బలమడుగు పర్యాటక కేంద్రం ప్రాంతంలో కల్కి ఆధీనంలో ఉన్న 21 ఎకరాలకు సంబంధించిన వివాదాస్పద భూముల్లో బుధవారం శ్రీకాళహస్తి, సత్యవేడు అటవీశాఖ ఎఫ్ఆర్ఓలు, బీఎన్‌కండ్రిగ తహసీల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించారు. శ్రీకాళహస్తి ఎఫ్ఆర్ఓ లోకేష్, సత్యవేడు ఎఫ్ఆర్ఓ త్రినాథ్‌రెడ్డి, బీఎన్‌కండ్రిగ తహసీల్దార్ శ్రీదేవి, మండల సర్వేయర్ రమణయ్య, సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో సర్వే చేశారు. పూర్తి వివరాలు సేకరించిన తర్వాత ప్రభుత్వానికి నివేదిస్తామని అధికారులు తెలిపారు.

ఆక్రమణ తొలగింపు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కనమనంబేడు రెవెన్యూలోని సర్వే నంబరు 352లోని స్థలం ఆక్రమించి వేసిన గుడిసెను బుధవారం వీఆర్ఓ బాల మురళి సిబ్బందితో కలసి తొలగించారు. భూఆక్రమణపై స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన చెప్పారు. వీఆర్ఓ జగదీష్, వీఆర్ఏలు అనిల్, సురేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేపరామర్శ

శ్రీకాళహస్తి: తొట్టంబేడు మండలంలో పలువురు వైఎస్ఆర్‌సీపీ నాయకులను మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. చిన్నకనపర్తిలో వైఎస్ఆర్‌సీపీ నాయకు డు గోపాల్‌నాయుడును, కొణతనేరిలో పార్టీ నాయ కుడు తిరుపాల్ సతీమణి మాధవిని పరామర్శించారు. శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



గోపాల్‌నాయుడును పరామర్శిస్తున్న మధుసూదన్‌రెడ్డి, అంజూరు